నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి..
www.suryaa.com

EVENING EDITION
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
సోమవారం
10-02-2025
పేజీలు: 02




# ట్రంప్ మరో కీలక నిర్ణయం

రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. పాలనలో తన మార్క్ చూపిస్తున్నారు. సంచలన నిర్ణయాలు తీసుకుంటూ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నారు. ట్రంప్ ఇప్పటికే వివిధ దేశాలపై సుంకాలను వడ్డిస్తూ వాణిజ్య యుద్ధానికి తెరతీసిన విషయం తెలిసిందే. కెనడా, మెక్సికో, చైనాలపై దిగుమతి సుంకాలను భారీగా పెంచారు. ఇప్పుడు తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. అమెరికా దిగుమతి చేసుకునే ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై 25 శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించారు. ఆదివారం న్యూఓర్లియన్స్‌కు వెళ్లే ముందు మీడియాతో మాట్లాడిన ట్రంప్.. ఈ మేరకు ప్రకటన చేశారు. మంగళవారం నాటికి వీటిపై పరస్పర సుంకాలను ప్రకటిస్తామని వెల్లడించారు. ఆ తర్వాత అవి వెంటనే అమల్లోకి వస్తాయని స్పష్టం చేశారు. మొదటిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు కూడా ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై సుంకాలను విధించారు. కానీ, కెనడా, మెక్సికో, బ్రెజిల్ సహా పలు వాణిజ్య భాగస్వామ్యలకు దీని నుంచి మినహాయింపు ఇచ్చారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జో బైడెన్.. ఈ కోటాను కొనసాగించారు. ప్రస్తుతం అమెరికా ఉక్కు దిగుమతుల్లో సింహభాగం కెనడా, మెక్సికో, బ్రెజిల్ నుంచే జరుగుతాయి. ఆ తర్వాత దక్షిణ కొరియా, వియత్నాం ఉన్నాయి. ఇక, అల్యూమినియం విషయానికి వస్తే అమెరికాకు అతిపెద్ద సరఫరాదారుగా కెనడా ఉంది. దీనిని ఎగుమతి చేసి భారీగానే కెనడా లబ్ది పొందుతోంది. 2024లోని మొదటి 11 నెలల్లో మొత్తం అల్యూమినియం దిగుమతుల్లో 79 శాతం కెనడా నుంచే వచ్చింది. ఆ తర్వాతి స్థానం మెక్సికోదే. అయితే, ట్రంప్ తాజా నిర్ణయం ఎవరిని లక్ష్యంగా చేసుకొని ఉంటుందన్నదానిపై మాత్రం స్పష్టతలేదు.



ధర్మరక్షకులు దాడులు చేస్తారు...
## రాజ్యాంగ రక్షకులు చూస్తూ కూర్చుంటారు
### ప్రభుత్వం ఏం చేస్తోందన్న కేటీఆర్

రంగారెడ్డి జిల్లా చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్‌పై దాడి ఘటన కలకలం రేపుతోంది. రామరాజ్యం అనే ర్యాడికల్ సంస్థకు చెందిన 20 మంది దాడి చేసినట్టు పోలీసులు గుర్తించారు. రామరాజ్య స్థాపనకు మద్దతు ఇవ్వాలని కొంతమంది వ్యక్తులు కోరారని..అందుకు రంగరాజన్ నిరాకరించడంతో తమ కుమారుడిని తీవ్రంగా హింసించారని ఆయన తండ్రి సౌందర్ రాజన్ తెలిపారు. దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాడి ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ నెల 7 తేదీన దాడి ఘటన జరిగినట్టు బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే రెండు రోజుల తర్వాత విషయం బయటపడ్డం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఘటనపై ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. '' ధర్మరక్షకులపై దాడులు చేస్తారు_ _ _రాజ్యాంగ రక్షకులు చూస్తూ కూర్చుంటారు'' అంటూ కామెంట్స్ చేశారు కేటీఆర్. దాడికి సంబంధించిన వీడియోలు ఉన్నా కూడా.. హోం మంత్రి? ముఖ్యమంత్రి? ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఘటనపై హిందూ ధర్మ పరిరక్షకులు ఒక్క మాట కూడా మాట్లాడలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.



## జైలులో ఉన్నప్పుడే ఎక్కువగా నిద్రపోయాను: సల్మాన్ ఖాన్

బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్ ఖాన్ తన నిద్రకు సంబంధించి ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు. తన మేనల్లుడు అర్హాన్ ఖాన్ నిర్వహించిన డంబ్ బిర్యానీ అనే పాడ్‌కాస్ట్‌లో చీఫ్ గెస్ట్‌గా హాజరయ్యాడు సల్మాన్ ఖాన్. ఈ పాడ్‌కాస్ట్‌లో భాగంగా సల్మాన్ మాట్లాడుతూ.. తాను జైలులో ఉన్నప్పుడే ఎక్కువగా నిద్రపోయినట్లు వెల్లడించాడు. నాకు సాధారణంగా అందరిలాగా నిద్రపట్టదు. పడుకుంటే గంటన్నర లేదా రెండు గంటలు అంతే నిద్రపోతాను. ఆపై ఏదో ఒక రోజు నెలకు ఒకసారి, ఏడు గంటలు నిద్రపోతాను. షూటింగ్‌లో టైంలో దొరికినప్పుడు షాట్ల మధ్య నిద్రపోతాను. షూటింగ్‌లలో కుర్చీలపై పడుకున్న రోజులు కూడా ఉన్నాయి. అయితే నేను ఎక్కువగా నిద్రపోయిందంటే జైలులో ఉన్నప్పుడే. అక్కడ అయితే ఏ ఇబ్బంది లేకుండా 8 గంటలు నిద్రపోయేవాడిని. నేను ఏం చేయాలనే ప్రదేశాలలో ఉన్నప్పుడు నిద్ర మాత్రమే పోతాను అంటూ చెప్పుకొచ్చాడు.

## గోదాములో చెలరేగిన మంటలు.. భారీగా ఆస్తి నష్టం

ఆమనగల్లు పట్టణంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఆదివారం రాత్రి దాటిన తర్వాత మున్సిపాలిటీ కార్యాలయం ఎదురుగా ఉన్న పాత గోదాములో అకస్మాత్తుగా మంటలు చెలరేగి క్షణాల్లోనే వ్యాపించాయి. మంటలు తీవ్రమవుతుండటంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. మంటలు మరింత వ్యాపించకుండా సమయానుకూలంగా చర్యలు తీసుకోవడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ ఘటనలో భారీగా ఆస్తినష్టం జరిగినట్లు తెలుస్తోంది. గోదాములో పెద్ద మొత్తంలో నిల్వ ఉంచిన సామగ్రి దగ్ధమైనట్లు సమాచారం. అయితే, ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## బెంగళూరులో అట్టహాసంగా ప్రారంభమైన ఎయిర్ షో

ఇండియాస్ బిగ్గెస్ట్ ఎయిర్ షో మొదలైంది. భారతో పాటు ప్రపంచదేశాల యుద్ధవిమానాలు గగనతలంలో సందడి చేస్తున్నాయి. రెండేళ్లకోసారి అత్యంత ప్రతిష్టాత్మక జరిగే ఈ షోకి వేదికైంది బెంగళూరులోని యలహంక. జనవరి 10 నుంచి 14వరకు జరగనుందీ ఎయిర్ షో. 'ది రన్‌వే టు ఎ బిలియన్ అపార్చునిటీస్' అనే థీమ్‌తో జరుగుతుందీ ఎయిర్ షో. ప్రపంచదేశాల యుద్ధవిమానాలు షోలో పాల్గొంటున్నప్పటికీ అందరి దృష్టి ఇండియా, రష్యా, అమెరికాపైనే ఉంది. అయితే ఈసారి అప్‌డేటెడ్ టెక్నాలజీతో అద్భుత ప్రదర్శన ఇచ్చేందుకు రష్యా ఉవ్విళ్లూరుతోంది. రష్యా రూపొందించిన ఎస్‌యూ-57, అలాగే అమెరికాకు చెందిన ఎఫ్-35 లైట్నింగ్ 2 విమానాలను ఈ షోలో ప్రత్యేకంగా ప్రదర్శించనున్నారు. ఈ ప్రదర్శనలో 90 వరకు దేశాలు ప్రాతినిధ్యం వహించనున్నట్లు అధికారులు తెలిపారు. కేంద్ర రక్షణశాఖ ఈ ఎయిర్ షోని 1996 నుంచి రెండు సంవత్సరాలకోసారి నిర్వహిస్తూ వస్తోంది. ఇప్పటివరకు



14సార్లు ఎయిర్ షోలు జరగ్గా_ _ _ ఇది 15వ ఎయిర్‌షో. అలాగే ప్రతీసారి బెంగళూరే ఎయిర్‌షోకి అతిథ్యమిస్తూ వస్తోంది. మరోవైపు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేసింది కేంద్రం. ఎయిర్ షో చూసేందుకు పలురాష్ట్రాల నుంచి బెంగళూరు వస్తుండటంతో భారీ భద్రత ఏర్పాటు చేశారు.



## హర్షిత్ రాణాపై రోహిత్ శర్మ ఫైర్

బౌలర్ హర్షిత్ రాణాపై నోరు పారేసుకున్నాడు కెప్టెన్ రోహిత్ శర్మ. ఇంగ్లండ్‌తో కటక్‌లో జరిగిన రెండో వన్డేలో ఈ ఘటన చోటుచేసుకున్నది. హర్షిత్ ఆవేశంలో బంతిని విసిరేయడంతో.. ఆ బాల్ బౌండరీ దాటింది. దీంతో ఇంగ్లండ్ జట్టుకు నాలుగు బై రన్స్ వచ్చాయి. ఆ సమయంలో రోహిత్ శర్మ తన సహనాన్ని కోల్పోయాడు. ఇన్నింగ్స్ 32వ ఓవర్‌ను హర్షిత్ రాణా వేశాడు. ఆ ఓవర్ రెండో బంతికి నాలుగు ఎక్స్‌ట్రా రన్స్ వచ్చాయి. బ్యాటర్ జోస్ బట్లర్ క్రీజ్‌లోనే ఉన్నా.. అతని దిశగా అనవసరంగా హర్షిత్ బంతిని విసిరేశాడు. ఆ బాల్ స్టంప్స్‌కు దూరంగా వెళ్లింది. కీపర్ కూడా దాన్నిఅందుకోలేకపోయాడు. ఆ టైంలో రోహిత్ తన సహనాన్ని కోల్పోయాడు. హర్షిత్ వైపు సంకేతం చేస్తే.. దిమాక్ కిదర్ హై తేరా అంటూ అరిచాడు. మెదడు పనిచేస్తుందా లేదా అన్న ఉద్దేశంతో హర్షిత్‌పై రోహిత్ ఫైర్ అయ్యాడు. ఆ ఘటనకు చెందిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది.



## 18 నుంచి ఓటీటీలోకి 'ముఫాసా ది లయన్ కింగ్'

హాలీవుడ్ బ్లాక్ బస్టర్ 'ముఫాసా: ది లయన్ కింగ్' ఓటీటీలోకి రాబోతుంది. తాజాగా ఈ సినిమా ఓటీటీ అప్‌డేట్‌ని ప్రకటించారు మేకర్స్. 'ది లయన్ కింగ్' సినిమాకు ప్రీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ అందుకోవడమే కాకుండా ఇండియాలోనే దాదాపు రూ.100 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఇక తెలుగులో ముఫాసా అనే రాజు పాత్రకు మహేశ్ బాబు డబ్బింగ్ చెప్పగా.. బాలీవుడ్ హిందీ వెర్షన్‌కి షారుఖ్ ఖాన్ డబ్బింగ్ చెప్పాడు. ప్రముఖ ఓటీటీ వేదిక డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఈ నెల 18 నుంచి అందుబాటులో ఉండనున్నట్లు సమాచారం. కాగా దీనిపై ప్రకటన రావాల్సి ఉంది.



## బన్నీకి నో.. తారక్‌కి ఎస్?

ఖాన్‌లతో జత కట్టకుండా.. సోలోగా తొమ్మిదొందల కోట్ల హిట్‌ను కొట్టిన క్రెడిట్ శ్రద్ధా కపూర్‌ది. 'స్త్రీ2' తర్వాత బాలీవుడ్‌లో ఆమె క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. ఆమెతో సినిమా చేసేందుకు నిర్మాతలు క్యూ కడుతున్న పరిస్థితి. ఇంతటి క్రేజ్‌ని ఎంజాయ్ చేస్తూ.. ఓ ఐటమ్ సాంగ్‌లో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందట శ్రద్ధా కపూర్. ప్రస్తుతం బీటౌన్‌లో ఈ వార్త చర్చనీయాంశమైంది. హృతిక్, తారక్ కలిసి నటిస్తున్న మల్టీస్టారర్ 'వార్ 2'లోని కీలక సన్నివేశంలో వచ్చే ఐటమ్‌నంబర్ కోసం శ్రద్ధను సంప్రదించారట దర్శకుడు అయాన్ ముఖర్జీ. సింగిల్ సిట్టింగ్‌లోనే ఈ పాటలో నర్తించేందుకు శ్రద్ధ ఓకే చెప్పిందట. హీరోయిన్‌గా చేస్తే ఇచ్చేంత పారితోషికం ఒక్క పాటకే ఇచ్చేందుకు అగ్రిమెంట్ కుదరటం వల్లే శ్రద్ధా కపూర్ ఓకే చెప్పిందని బీటౌన్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి. నిజానికి రెండేళ్ల క్రితం ఐటమ్ సాంగ్ కోసమే 'పుష్ప2' టీమ్ శ్రద్ధా కపూర్‌ని సంప్రదించింది. కానీ ఆమె ఒప్పుకోలేదు. దాంతో ఆ ఛాన్స్ శ్రీలీలను వరించింది. ఇప్పుడు 'వార్ 2' సాంగ్‌కి మాత్రం శ్రద్ధ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేసింది. అంటే.. బన్నీకి నో చెప్పి.. తారక్‌కు ఎస్ చెప్పిందన్నమాట. ప్రస్తుతం ఈ విషయంపై బాలీవుడ్‌లో చర్చోపచర్చలు జరుగుతున్నాయి.

సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM




# 300 కిలోమీటర్ల ట్రాఫిక్ జామ్.. మహాకుంభ్ యాత్రికుల అవస్థలు

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు ప్రపంచం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. లక్షలాది మంది భక్తులు ఇప్పటికే ప్రయాగ్‌రాజ్ చేరుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే దారులన్నీ రద్దీగా మారాయి. లక్షల సంఖ్యలో భక్తులు కుంభమేళా వైపు వెళ్తుండటంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. దీంతో భక్తులు కుంభమేళా ప్రాంతానికి చేరుకోలేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. కాగా, అధిక రద్దీ కారణంగా ప్రయాగ్‌రాజ్ సంగం రైల్వే స్టేషన్‌ను శుక్రవారం వరకు అధికారులు మూసివేశారు. దీంతో భక్తులు రోడ్డు మార్గాన్ని అనుసరిస్తున్నారు. ఈ క్రమంలో ఒకేసారి అధిక సంఖ్యలో వాహనాలు రోడ్డుపైకి రావడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. వాహనాలు ముందుకు కదలని పరిస్థితి. ఆదివారం నుంచి సంగమం రోడ్డులో వందలాది వాహనాలు నిలబడిపోయాయి. చాలా నెమ్మదిగా ముందుకు కదులుతున్నాయి. దీంతో యాత్రికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. ట్రాఫిక్ సమస్య కారణంగా గంటల తరబడి రోడ్డుపైనే నిలబడిపోతున్నారు.




# ఓటిటిలో అదరగొడుతున్న "గేమ్ ఛేంజర్"

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా కియారా అద్వానీ హీరోయిన్ గా దర్శకుడు శంకర్ తెరకెక్కించిన లేటెస్ట్ అవైటెడ్ చిత్రం "గేమ్ ఛేంజర్" కోసం అందరికీ తెలిసిందే. అయితే ఈ చిత్రం ఈ సంక్రాంతి కానుకగా రిలీజ్ అయ్యింది కానీ అనుకున్న రేంజ్ లో సక్సెస్ కాలేకపోయింది. అయితే ఈ చిత్రం ఇటీవల ఓటిటిలో కూడా స్ట్రీమింగ్ కి వచ్చేసింది. ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకోగా ఇందులో హిందీ మినహా మిగతా భాషల్లో ఇపుడు స్ట్రీమింగ్ అవుతుంది. అయితే ఓటిటిలో వచ్చాక పలు అంశాల్లో మళ్ళీ ప్రశంసలు కొన్ని విమర్శలు కూడా వస్తున్నాయి కానీ వీటి అన్నిట్లో కూడా ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం అదరగొడుతుంది. ఇలా ప్రస్తుతం గేమ్ ఛేంజర్ ప్రైమ్ వీడియోలో ఇండియా వైడ్ గా నెంబర్ 1 స్థానంలో ట్రెండ్ అవుతుంది. దీనితో గేమ్ ఛేంజర్ కి ఓటిటిలో విశేష ఆదరణ లభిస్తుంది అని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందించగా దిల్ రాజు నిర్మాణం వహించిన సంగతి తెలిసిందే.



# కుంభమేళాలో విజయ్ దేవరకొండ

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయోగ్ రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు టాలీవుడ్ నటుడు విజయ్ దేవరకొండ హాజరయ్యాడు. తన ఫ్యామిలీతో కలిసి ఆదివారం ప్రయాగ్‌రాజ్‌కి వెళ్లిన విజయ్ మహా కుంభమేళాలో పాల్గొన్నాడు. అనంతరం త్రివేణి సంగమంలో తన అమ్మతో కలిసి పవిత్ర స్నానం ఆచరించారు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలను తన సోషల్ మీడియా వేదికగా పంచుకున్నాడు విజయ్. అంతకుముందు విజయ్ ప్రయాగ్‌రాజ్ వెళ్లడానికి శనివారం హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ వెళ్లగా.. విజయ్ ఎక్కిన సాంకేతిక సమస్యల కారణంగా 5 గంటల పాటు ఆలస్యం అయ్యింది. సినిమాల విషయానికి వస్తే.. విజయ్ ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరితో ఒక ప్రాజెక్ట్ చేస్తున్నాడు. పీరియాడిక్ కథతో వస్తున్న ఈ సినిమాలో భాగ్యశ్రీ భోర్సే కథానాయికగా నటిస్తుండగా.. సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నాడు.

# పరీక్షా పే చర్చలో విద్యార్థులతో ప్రధాని మోదీ



విద్యార్థుల్లో పరీక్షల భయాన్ని పోగొట్టేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఏటా ప్రత్యేకంగా 'పరీక్షా పే చర్చ' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది కూడా 8వ ఎడిషన్ పరీక్షా పే చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఢిల్లీలోని సుందరవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులతో ప్రధాని ముచ్చటించారు. ఏటా ఈ కార్యక్రమాన్ని న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహిస్తుంటారు. అయితే ఈ సారి 36 మంది విద్యార్థులను సుందర్ నర్సరీకి తీసుకెళ్లి ముచ్చటించారు. పరీక్షల్లో ఒత్తిడి సహా అనేక సమస్యలపై వారితో సంభాషించారు. ఒత్తిడికి లోనుకాకుండా చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పరీక్షలే సర్వస్వం అనే భావనతో జీవించకూడదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన పాఠశాల జీవితంలోని క్షణాలను విద్యార్థులతో పంచుకున్నారు ప్రధాని మోదీ. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు కూడా మోదీ సమాధానాలిచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియోని ప్రధాని ఎక్స్ వేదికగా షేర్ చేశారు.

# రైతు భరోసాకు మళ్లీ బ్రేక్

యాసంగి సీజన్ రైతుభరోసా మళ్లీ ఆగిపోయింది. గత నెల 26న పైలట్ ప్రాజెక్టు గ్రామాల్లో కొంతమంది రైతులకు రైతుభరోసా జమచేసిన సర్కారు ఆ తర్వాత 10 రోజులకు అంటే ఈ నెల 5న ఎకరం భూమి ఉన్న రైతులకు ఇచ్చినట్టు ప్రకటించింది. ఆ తర్వాత మళ్లీ నిలిపివేసింది. 6వ తేదీన రెండు ఎకరాల రైతులకు రైతుభరోసా అందాలి. కానీ, ఐదు రోజులు గడుస్తున్నా.. రైతుల ఖాతాల్లో పైసా జమ కాలేదు. ఈ విధంగా యాసంగి రైతుభరోసా పంపిణీ ఆగుతూ సాగుతున్నది. ఈ యాసంగిలో సుమారు 1.5 కోట్ల ఎకరాలకు సంబంధించి రూ.8,400 కోట్లు పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమ చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్వయంగా వెల్లడించారు. అయితే ఇప్పటి వరకు కేవలం 21.45 లక్షల మంది రైతులకు రూ.1,126.54 కోట్లు మాత్రమే పెట్టుబడిసాయం అందజేశారు. ఈ లెక్కన రైతులకు ప్రభుత్వం ఇం కా రూ.7,274 కోట్లు బాకీ పడింది. ఈ బాకీ ఎప్పటి వరకు తీర్చుతుందో స్పష్టత లేదు. అసలు తీర్చుతుందో, ఎగ్గొడుతుందోననే అనుమానాలు వ్య క్తమవుతున్నాయి. వారం, పది రోజులకోసారి కొంతమంది రైతులకు రైతుభరోసా ఇస్తూపోతే యాసంగి సీజన్ పూర్తయి... వానకాలం మొదలైనా పంపిణీ పూర్తికాదనే విమర్శలు వస్తున్నాయి. ఎంత మంది రైతులకు, ఎ ప్పుడు, ఎంత విస్తీర్ణానికి ఇస్తున్నారనే వివరాలను ప్రభుత్వం ఇప్పటివరకు వెల్లడించలేదు. యాసంగి రైతుభరోసా ఎప్పటికి పూర్తవుతుందో తెలియని పరిస్థితి నెలకొన్నది.





# జిమ్‌లో మెగా బ్రదర్స్

సినిమాల విషయానికి వస్తే.. గేమ్ ఛేంజర్‌తో ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన రామ్ చరణ్ ఈ సినిమా డిజాస్టర్ అవ్వడంతో ప్రస్తుతం బుచ్చిబాబు సనా దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నాడు. ఆర్‌సీ16 అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ సినిమా రాబోతుంది. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా.. మైత్రీ మూవీ మేకర్స్ సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు. వరుణ్ తేజ్ విషయానికి వస్తే.. ఇటీవల మట్కా అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చి మరో డిజాస్టార్‌ను అందుకున్నాడు. ఈ మధ్య వరుణ్ తేజ్ సినిమాలు చూస్తుంటే ప్లాఫ్‌లే లక్ష్యంగా సినిమాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇక యాక్షన్, లవ్, పీరియాడిక్ జానర్‌లతో డిజాస్టార్‌లను అందుకున్న వరుణ్ తనకు అచ్చోచ్చిన కామెడీ జానర్‌ను మళ్లీ నమ్ముకున్నాడు.



వెంకట్రాది ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ రాజా సినిమాలతో హిట్లు అందుకున్న దర్శకుడు మేర్లపాక గాంధీతో వరుణ్ ఒక సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాకు సంబంధించి వివరాలు త్వరలోనే వెల్లడికానున్నాయి.

# గుకేశ్ ఓటమి



ఫ్రీస్టయిల్ గ్రాండ్‌స్లామ్ టూర్‌లో భారత యువ గ్రాండ్‌మాస్టర్ దొమ్మరాజు గుకేశ్.. అమెరికా ఆటగాడు ఫాబియానో కరువానాతో జరిగిన తొలి క్వార్టర్స్‌లో ఓటమిపాలయ్యాడు. 40 ఎత్తుల్లో ముగిసిన ఈ పోరులో కరువానాదే పైచేయి అయింది. ఆట ఆరంభంలోనే ఆధిక్యం సాధించినప్పటికీ గుకేశ్ దానిని చివరిదాకా నిలుపుకోలేకపోయాడు. సోమవారం ఈ ఇద్దరి మధ్య రెండో క్వార్టర్స్ మ్యాచ్ జరుగుతుంది.

# 'విజయ్' సినిమాలో సంజయ్ దత్ ?



విజయ్ దేవరకొండ హీరోగా శ్యామ్ సింగ రాయ్ ఫేమ్ 'రాహుల్ సంకృత్యాన్' దర్శకత్వంలో ఓ సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ఐతే, ఈ సినిమాలో మరో అతిథి పాత్ర ఉందని, ఆ పాత్రలో బాలీవుడ్ సీనియర్ హీరో సంజయ్ దత్ కనిపిస్తున్నాడని తాజాగా టాక్ నడుస్తోంది. మరి ఈ వార్తలో ఎంతవరకు నిజం ఉందో చూడాలి. ఈ సినిమా షూట్ ఈ నెలలో మూడో వారం నుంచి స్టార్ట్ కానుందని తెలుస్తోంది. మొదటి షెడ్యూల్ లో విజయ్ దేవరకొండ ఎంట్రీ సీన్స్ ను షూట్ చేస్తారట. ఇక, ఈ సినిమాలో విజయ్ దేవరకొండ పూర్తిగా సరికొత్త గెటప్ లో కనిపిస్తాడని.. ముఖ్యంగా విజయ్ లుక్ చాలా కొత్తగా ఉంటుందని టాక్ నడుస్తోంది. కాగా, 1854-78 మధ్య కాలంలో జరిగే కథ కాబట్టి, సినిమాలో చాలా వేరియేషన్స్ ఉంటాయని తెలుస్తోంది. పైగా ఆర్నాల్డ్ వోస్లూ ఈ సినిమాలో ఓ కీలక పాత్రలో నటిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. మరి నిజంగానే ఆయన ఈ సినిమాలో నటిస్తే కచ్చితంగా ఈ సినిమాకి ప్లస్ అవుతుంది. ఎంతైనా 'రాహుల్ సంకృత్యాన్' దర్శకత్వంలో నాని హీరోగా వచ్చిన శ్యామ్ సింగ రాయ్ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. దీంతో, విజయ్ దేవరకొండ సినిమా పై కూడా భారీ అంచనాలు ఏర్పడ్డాయి.



# హాట్ పిక్స్‌తో హీట్ పెంచుతున్న కేట్ శర్మ

టీవీ నటి కేట్ శర్మ తన అభిమానుల హృదయాలను ఎలా గెలుచుకోవాలో బాగా తెలుసు. కేట్ ఇటీవల తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతా నుండి హాట్ పిక్చర్‌లను షేర్ చేయడం వల్ల ఆమె ప్రతిరోజూ వార్తల్లో నిలుస్తోంది మరియు వారు కామెంట్ బాక్స్‌లో ఫైర్ ఎమోజీలను కురిపిస్తున్నారు ఇన్‌స్టాగ్రామ్‌లో తన బోల్డ్ ఫోటోలతో ఎప్పుడూ విధ్వంసం సృష్టిస్తుంది. నటి తన చిత్రాలను ఇన్‌స్టాలో అప్‌లోడ్ చేసినప్పుడల్లా, అవి నిమిషాల్లోనే అభిమానులలో త్వరగా వైరల్ అవుతాయి, నటి మరోసారి తన తాజా హాట్ ఫోటోలతో అభిమానుల దృష్టిని ఆకర్షించింది, అందులో ఆమె బీచ్‌లో చాలా సిజ్లింగ్‌గా పోజులిచ్చింది కేట్ శర్మ.